సోమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

రేపటి నుంచి సోమేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

ఏర్పాట్లు పరిశీలించిన అదనపు కలెక్టర్

పాలకుర్తి, మార్చి 5 : మండల కేంద్రంలోని స్వయం భు సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి క్షేరగిరి క్షేత్రంలో ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు మహాశివరాత్రి జాతర, బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో దేవాదాయశాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. భక్తులకు కల్పించిన సౌ కర్యాలు, ఏర్పాట్లపై మంగళవారం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ దేవస్థాన ఈవో భాగం లక్ష్మీప్రసన్న, తహసీల్దార్ వెంకటేశంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి వేడుకలకు హాజరయ్యే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. తాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. జాతర ప్రదేశంలో పారిశుధ్యంపై జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్‌వో శ్రీనివాస్, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ముంజ రాములు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు కలెక్టర్‌ను ఆహ్వానిస్తున్న ఈవో లక్ష్మీప్రసన్న

కలెక్టర్‌కు బ్రహ్మోత్సవాల ఆహ్వానం

మహాశివరాత్రి జాతర, బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని మంగళవారం దేవస్థానం ఈవో భాగం లక్ష్మీప్రసన్న జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాకు ఆహ్వాన పత్రిక అందజేశారు. మంగళవారం జనగామలో కలెక్టర్‌ను జాతర ఏర్పాట్లను వివరించారు. ఆమె వెంట ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, దేవగిరి ఆనిల్‌శర్మ ఉన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

మాల్ ప్రాక్టీస్‌లో పట్టుబడిన ఓ విద్యార్థి

జనగామ చౌరస్తా, మార్చి 5 : ఇంటర్ థియరీ వార్షిక పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. 6వ రోజు జిల్లాలోని 18పరీక్ష కేంద్రాల్లో సెకండ్ ఇయర్ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్-2ఏ, బాటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జనరల్ విభాగం విద్యార్థులు 3,286మంది హాజరుకావాల్సి ఉం డగా 3,229మంది మాత్రమే పరీక్ష రాశారు. 57మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1,094మంది హాజరుకావాల్సి ఉండగా 1,054మంది పరీక్ష రాశారు. 40మంది గైర్హాజరయ్యారు. జనరల్, ఒకేషనల్ విభాగం కలిపి సెకండ్ ఇయర్‌లో హాజరు శాతం 97.79 నమోదైంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈవో బైరి శ్రీనివాస్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రెస్టన్, ఎస్సార్ ఒకేషనల్, తేజస్వీ, నర్మెట ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఈసీ మెంబర్లు వేర్వేరుగా పరిశీలించారు. దేవరుప్పుల, కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సభ్యులు తనిఖీ చేశారు. జనగామ ఎస్సార్ ఒకేషనల్ కళాశాలలో ఓ విద్యార్థి మాల్ ప్రాక్టీస్‌లో అధికారులకు పట్టుపడ్డాడు.

రేణుకాఎల్లమ్మ తల్లికి బోనాలు

చిన్న పెండ్యాలలో ఘనంగా వేడుకలు

రేణుకాఎల్లమ్మ ఆలయానికి బోనాలతో వెళ్తున్న భక్తులు

చిల్పూరు, మార్చి 5 : మండలంలోని చిన్నపెండ్యాలలో రేణుకాఎల్లమ్మ తల్లికి గ్రామస్తులు మంగళవారం బోనాలు సమర్పించారు. గౌడ సంఘంతో ఇతర కులాల వారు భక్తిశ్రద్ధలతో బోనాలను తీసుకుని గ్రామ శివారులోని రేణుకా ఎల్లమ్మ ఆలయం వరకు డప్పుచప్పుళ్లతో వెళ్లారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో గడుపాలని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, ఎంపీటీసీ తాళ్లపల్లి ఉమాసమ్మయ్య, గౌడ సంఘం ఉపాధ్యక్షుడు పూజారి రాజ్‌మోహన్‌గౌడ్, కార్యదర్శి తాళ్లపల్లి రామ్‌నారాయణగౌడ్, కోశాధికారి క్రాంతి కుమార్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు మొగిలిగౌడ్, గట్టు రవిగౌడ్, రామ్‌చరణ్‌గౌడ్, మాచర్ల లక్ష్మీనారాయణగౌడ్, తాళ్లపల్లి రాజుగౌడ్, జనగామ యాదగిరి, తాళ్లపల్లి జగన్నాథం, బొందయ్య, ప్రవీణ్, దామోదర్, సంపత్‌కుమార్, గంగరాజు, యాదగిరి, రవీందర్‌రెడ్డి, రవీందర్, వెంకటేశ్వర్లు, శ్యామ్, రాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178.
NTW-00

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

CHANGE OF NAME

★I, DODDA LAXMI, W/o. Immadi Srinivas, R/o. 3-5, Gandhi Street, Chandrugonda, Warangal Dist., TS. Changed My Name as IMMADI SARITHA, W/o. Immadi Srinivas.
NT-328074

★I, IMMADI SRINIVASULU, S/o. Immadi Ramaiah, R/o. 3-5, Gandhi Street, Chandrugonda, Warangal Dist., TS. Changed My Name as IMMADI SRINIVAS, S/o. Immadi Ramaiah.
NT-328074

★I, CHANDA RAVI SHANKER, S/o. Chanda Venkat Rao, R/o. 1-5-71, Station Road, Mahabubabad Town & Dist., TS. Changed My Name as CHANDA RAVI SHANKAR, S/o. Chanda Venkat Rao.
NT-328074

★I, POLPJU RAJ KUMAR CHARY, S/o. Krishnamachary, R/o. 2-1-47/C, Bhavani Nagar, Mahabubabad Town & Dist., TS. Changed My Name as POLOJU RAJ KUMAR CHARY, S/o. Poloju Krishnamachary.
NT-328074

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

భక్తుల ఇలవేల్పు సిద్ధేశ్వరుడు

- నేటి నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు
- 8న మహాశివరాత్రి వేడుకలు
- కొడవటూరులో దేవాదాయశాఖ ఏర్పాట్లు

బచ్చన్నపేట, మార్చి 5 : స్వయంభూ సిద్ధేశ్వరుడు కొలువుదీరిన కొడవటూరు సిద్ధులగుట్టలో నేటి నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ నెల 6నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే వేడుకలకు దేవాదాయశాఖ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. శివ పార్వతుల క ల్యాణం, అగ్నిగుండాల ప్రవేశం వంటి ప్రధాన ఘట్టాలతో ఉత్సవాలు జరుగుతాయి. ఆలయ ఆ వరణలోని మైదానంలో దాతల సహకారంతో నిర్మించిన కల్యాణ మండపంలో ఆశేష భక్తజనం మధ్యలో వేడుకలు నిర్వహించనున్నారు. ఉత్సవాలకు జనగామ, ఆలేరు, యాదగిరిగుట్ట, సిద్దిపేట, వరంగల్, హైదరాబాద్, భువనగిరి ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు వస్తారు. సిద్ధులగుట్ట వరకు ఆర్టీసీ జనగామ, సిద్దిపేట, యాదగిరిగుట్ట నుంచి ప్రత్యేక సర్వీసులు నడుపనుంది.

కొడవటూరులోని సిద్ధులగుట్ట ఆలయం

సిద్ధేశ్వరుడు మహిమాన్వితుడు..

కొండ సొరికెల్లో కొలువుదీరిన స్వయంభూ సిద్ధేశ్వరుడు మహిమాన్వితుడని భక్తులు కొలుస్తుం టారు. మూడు దశాబ్దాల నుంచి ఏడాదికోసారి చింతాకు పరిమాణంలో శివలింగం పెరుగుతుందని స్థానికులు చెబుతారు. 98ఏళ్ల క్రితం దీని చుట్టు కొలత 21.50 ఇంచులుండగా ప్రస్తు తం 27.50 ఇంచులు, పొడవు 11.50 ఇంచులు పెరిగినట్లు చరిత్ర చెబుతుంది. పుట్టు లింగం పెరుగుతుందనడానికి నిదర్శనం రెండు ఇత్తడివి, ఒకటి వెండిది. చింతాకు పరిమాణంలో పెరుగడంతో అవి సరిపోవడం లేదని ఆలయ పూజారి ఓంనమఃశివాయ తెలిపారు.

ఆలయంలోని శివలింగం

నిత్య కార్యక్రమాలు ఇవే...

ఈ నెల 6న ఉదయం 9 గంటలకు గంగపూజ, రుత్విక్‌కరణం ఉంటాయి. 7న ఉదయం 8నుంచి 10గంటల వరకు మహన్యాసపూర్వక ఏకదశ రుద్రాభిషేకం బిల్వార్చన. 8న మహాశివరాత్రి తెల్లవారుజామున 4.30గంటలకు మహన్యాస రుద్రాభిషేకం, ఉదయం 6నుంచి 10గంటల వరకు సామూహిక రు ద్రాభిషేకాలు, 12గంటలకు దిష్టికుంభం, రాత్రి 7.01గంటలకు శివ పార్వతుల కల్యా ణం, రాత్రి 12గంటలకు లింగోద్భవ కాల పూజ, తెల్లవారు జామున అగ్నిగుండ ప్రజ్వలన, 9న అష్టదిక్పాల పూజ, బలిహరణ అగ్ని పూజ, అగ్ని ప్రవేశంతో ఉత్సవాలు ముగుస్తాయని ఈవో చిందం వంశీ, పూజారి ఓం నమఃశివాయ తెలిపారు.

ఎమ్మెల్యే పల్లాకు ఆహ్వాన పత్రిక అందిస్తున్న ఆలయ ఈవో వంశీ, మాజీ సర్పంచ్ సతీశ్‌రెడ్డి

ఎమ్మెల్యే పల్లాకు ఆహ్వానం

కొడవటూరు సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా రావాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఆలయ ఈవో చిందం వంశీ, మాజీ సర్పంచ్ సతీశ్‌రెడ్డి మంగళవారం ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సిద్ధేర్వరుడి బ్రహ్మోత్సవాలను ఏటా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి వేడుకలకు హాజరుకావాలని పల్లాను కోరినట్లు వారు వివరించారు. వారి వెంట సీనియర్ అసిస్టెంటు చల్లా రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

సిద్ధేశ్వరుడికి పూజలు చేస్తున్న డీసీపీ సీతారాం

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై డీసీపీ పరిశీలన

బచ్చన్నపేట, మార్చి 5 : మండలంలోని కొడవటూరులో ఈ నెల 6(నేటి)నుంచి నిర్వహించే సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను జనగామ డీసీపీ సీతారాం మంగళవారం పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే పార్కింగ్, శివపార్వతుల కల్యాణ వేదికను సందర్శించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో సిబ్బంది డీసీపీ, సీఐ, ఎస్సైలను స్వాగతించి సత్కరించారు. ఈ సందర్భంగా సీతారాం ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలని, ఇందుకు తమవంతు సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో చిందం వంశీ, ప్రధాన పూజారి ఓంనమఃశివాయ, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, సంగమేశ్వర్, సిబ్బంది చల్లా రాజేందర్‌రెడ్డి, మధు, భానుప్రకాశ్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

8న శివపార్వతుల కల్యాణం

బచ్చన్నపేట, మార్చి 5 : పద్మశాలీల ఆరాధ్య దైవమైన మండల కేంద్రంలోని మార్కండేయస్వామి ఆలయంలో ఈ నెల 8న మహాశివరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి గణపురం ఆనంద్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మహాశివరాత్రి రోజు సాయంత్రం 7.30గంటలకు పురోహితులు శ్రీకృష్ణశర్మ నేతృత్వంలో శివకల్యాణం నిర్వహించనున్నట్లు వివరించారు. వేడుకలకు భక్తులంతా తరలి రావాలని ఆయన కోరారు.

వార్షిక రుణ ప్రణాళిక రూ.3102.85 కోట్లు

కలెక్టర్ షేక్ రిజ్వానాబాషా

రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ చౌరస్తా, మార్చి 5 : 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లా వార్షిక రుణ ప్రణాళిక రూ.3102.85 కోట్లుగా నిర్ణయించినట్లు కలెక్టర్ షేక్ రిజ్వానాబాషా తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంట రుణాలు రూ.991.47, దీర్ఘకాలిక రుణాలు రూ.458.57, ఎంఎస్ఎంఈ రూ.1,46.03తో రుణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే రూ.2,259.51 కోట్ల రుణాలు లబ్ధిదారులకు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మిగతా రుణ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని బ్యాంకర్లను కలెక్టర్ రిజ్వాన్ భాషా ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌లో పెండింగ్ యూనిట్లు, పీఎంఈజీపీ పెండింగ్ యూనిట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, టర్మ్ రుణాలు, ఎంఎస్ఎంఈ, స్వయం సహాయక సంఘాలు, విద్యా, హౌసింగ్, ముద్ర, మెప్మా రుణ లక్ష్యాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా పీఎం విశ్వకర్మ పథకం కింద 18 రకాల చేతి వృత్తుల వారికి ఆర్థిక సాయం అందించడమే కాకుండా, వృత్తి నైపుణ్యంలో శిక్షణనిచ్చి వారికి రూ.15 వేల టూల్ కిట్లు అందిస్తారని పేర్కొన్నారు. అనంతరం పొటెన్షియల్ లింకుడ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని రిజ్వాన్‌బాషా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం శ్రీధర్, డీఆర్డీవో మొగులప్ప, డీఏవో వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

అర్హులందరికీ 'ఆరు గ్యారెంటీలు'

- 'ప్రజాపాలన' దరఖాస్తులకు మరో అవకాశం
- రాష్ట్ర విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ
- కలెక్టర్ షేక్ రిజ్వానాబాషాతో వీడియో కాన్ఫరెన్స్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

జనగామ చౌరస్తా, మార్చి 5 : అర్హులందరికీ ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో ఆయన మాట్లాడారు. ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై సమీక్షించారు. ఈ సందర్భంగా రిజ్వీ మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డులున్న వారికి రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని వర్తింపజేయాలని ఆదేశించారు. ఆరు గ్యారెంటీల అమలుకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని పేర్కొన్నారు. వీటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఇందుకోసం క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రజాపాలన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌పై శిక్షణ ఇప్పించాలని ఆయన సూచించారు. గృహజ్యోతి పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు జీరో కరెంట్ బిల్లులు పంపిణీ చేయాలన్నారు. గతంలో దరఖాస్తులు సమర్పించని వారి నుంచి కొత్తగా స్వీకరించాలని సూచించారు. తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, గ్యాస్ కనెక్షన్ నంబర్, విద్యుత్ మీటర్ నంబర్ వివరాలు కలిగిన డాక్యుమెంట్లతో ప్రజాపాలన సేవా కేంద్రాల్లో సమర్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సీఈవో అనిల్‌కుమార్, డీపీవో రంగాచారి, డీసీఎస్‌వో రోజారాణి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఈడీఎం దుర్గారావు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, మార్చి 5 : ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించే ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సు శిక్షణకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే దయానందరాణి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలతోపాటు బ్యాంకింగ్, ఆర్ఆర్‌బీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఉద్యోగాలకు ప్రిపేరయ్యే అభ్యర్థులు 100మందికి రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కోర్సులో ప్రవేశానికి ఎస్సీలకు 75శాతం, ఎస్టీలు 10శాతం, బీసీలకు 15శాతం రిజర్వేషన్ కేటాయించినట్లు తెలిపారు. ఈ నెల 6వ తేదీలోపు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐడీ టీఎస్.స్టడీ సర్కిల్, సీజీజీ.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఈ నెల 10న ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తామన్నారు. డైరెక్టర్ 9848494290 లేదా 040-23546552లో సంప్రదించాలని దయానంద రాణి సూచించారు.

కార్మికులు మెళకువలు పాటించాలి

రఘునాథపల్లి, మార్చి 5 : ఇళ్ల నిర్మాణంలో భవనిర్మాణ కార్మికులు మెళకువలు పాటించాలని భవన నిర్మాణ కార్మిక ట్రైనర్ వేణుగోపాల్ అన్నారు. మండలంలోని కంచనపల్లిలో 18నుంచి 45 ఏళ్లు కలిగి లేబర్ కార్డు ఉన్న కార్మికులతో తెలంగాణ భవన నిర్మాణశాఖ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్మికుడు లేబర్ కార్డు తీసుకోవాలన్నారు. ప్రమాదంలో మరణిస్తే రూ.2లక్షల బీమా వస్తుందని, ఇది కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వెలిశాల సుధాకర్, భవననిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 5 : సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఖాళీ సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ జీ కాళహస్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, గిరిజన గురుకుల పాఠశాలతోపాటు రాష్ట్రంలో 6,7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్లకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు, రంగారెడ్డి జిల్లా గౌలిదొడ్డి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలలో 9వ తరగతిలో, ఖమ్మంలో 8వ తరగతిలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు WWW.TSWREIS.IN వెబ్‌సైట్‌తోపాటు WWW.TSWREIS.AC.IN, TGTWGURUKULAM.TELANGANA.GOV.IN సంప్రదించాలన్నారు. దరఖాస్తులను ఈ నెల 23 వరకు పంపాలని కాళహస్తి కోరారు. ప్రవేశ పరీక్ష ఈ నెల 21న ఉదయం 11గంటలకు నిర్వహిస్తారని తెలిపారు.

ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

జనగామ చౌరస్తా, మార్చి 5 : జనగామ పట్టణం సంజయ్‌నగర్ వాటర్ ట్యాంకు వద్ద మంగళవారం సాయంత్రం పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో ఫయాజ్, నరేశ్, దుర్గాప్రసాద్, ఆసిఫ్, అబ్బాస్, బషీర్, నరేందర్ ఉన్నారని అర్బన్ సీఐ ఎల్ రఘు తెలిపారు. నిందితుల నుంచి రూ.4900తోపాటు పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎస్సై సృజన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే తెలపాలి

పార్టీల ప్రతినిధులతో కలెక్టర్

జనగామ చౌరస్తా, మార్చి 5 : ముసాయిదా ఓటరు జాబితా సవరణల్లో అభ్యంతరాలుంటే తెలపాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటరు జాబితాపై అఖిల పక్ష పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల వరకు ఓటరు జాబితా ముసాయిదా రూపకల్పన జరుగుతుందన్నారు. ఫారం 6, 7, 8 ద్వారా మార్పులు, చేర్పులు, తొలగింపులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 7,48,570 మంది ఓటర్లున్నారన్నారు. నేటి నుంచి ఈ నెల 14వ తేదీ వరకు ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ చేపడుతామన్నారు. జిల్లాలో 1366 బ్యాలెట్ యూనిట్లు, 1407 కంట్రోలింగ్ యూనిట్లు, 1297 వీవీ ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పోలింగ్ కేంద్రాలు 2కిలోమీటర్ల పరిధిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు జిల్లాలో 21,870 మంది పట్టభద్రులైన ఓటర్లు తమ పేరు నమోదు చేసుకున్నారని వెల్లడించారు. సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం, బీఎస్పీ ప్రతినిధులు రావెల రవి, విజయ్, శ్రీనివాస్‌రెడ్డి, ఎన్నికల పర్యవేక్షకులు రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి

ఆర్థిక సాయం

నర్మెట, మార్చి 5 : మండలంలోని అమ్మాపురానికి చెందిన బీఆర్ఎస్ మహిళా నాయకురాలు కుంటి స్వర్ణలత తల్లి ఎల్లమ్మ మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, ఎంపీటీసీ లక్ష్మీసిద్ధయ్య, మండల ఉపాధ్యక్షుడు పిట్టల రాజు, గ్రామ అధ్యక్షుడు కృష్ణంరాజు, నాయకులు సుధాకర్, రమేశ్, రవీందర్, కమలాకర్, గాల్‌రెడ్డి, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

నేడు చాగల్లులో రైతువేదిక

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడనున్న సీఎం

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 5 : ఐదు వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసి, దీని పరిధిలోని రైతులకు పంటల సాగుపై వ్యవసాయ అధికారుల ద్వారా ఆధునిక పద్ధతులు తెలిపేందుకు బీఆర్ఎస్ పాలనలో నాటి సీఎం కేసీఆర్ రైతువేదికను ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్ ద్వారా రైతులు తమ సమస్యలను వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేందుకు కృషి చేశారు. ఇదే తరహాలోనే నేడు మండలంలోని చాగల్లు రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్‌ను ప్రారంభిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతోపాటు వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడనున్నారని మండల వ్యవసాయ అధికారి చంద్రన్‌కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు జరిగే రైతు వేదికకు స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు, జఫర్‌గఢ్, రఘునాథపల్లి మండలాలకు చెందిన రైతులు హాజరు కావాలని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

తరిగొప్పుల, మార్చి 5: గుడుంబా స్థావరాలపై మంగళవారం పోలీసులు దాడులు నిర్వహించారు. స్థానిక ఎస్సై అయ్యల శ్వేత తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బొత్తలపర్రె శివారులో మూడావత్ అనుసూర్య వ్యవసాయ బావి వద్ద తనిఖీ చేయగా నాలుగు లీటర్ల గుడుంబా పట్టుబడింది. ఈ సందర్భంగా బెల్లం పానకాన్ని పోలీసులు ధ్వంసం చేశారు. నిందితురాలిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్వేత పేర్కొన్నారు. గుడుంబా తయారు చేసినా, విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

విద్యుదాఘాతంతో కాంట్రాక్ట్ ఉద్యోగి మృతి

అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆందోళన

మహేందర్‌రెడ్డి (ఫైల్)

లింగాలఘనపురం, మార్చి 5 : విద్యుత్‌శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిన కట్టర్‌గా విధ